దేవరుప్పుల నుంచి తొర్రూరు సభకు తరలిన బీఆర్ఎస్ శ్రేణులు

తొర్రూరుకు తరలిన పట్టభద్రులు

దేవరుప్పుల, మే 23 : బీఆర్ఎస్ ఆధ్వర్యంలో తొర్రూరులో జరిగిన పాలకుర్తి నియోజకవర్గ స్థాయి పట్టభద్రుల ఓటర్ల సమావేశానికి మండలంలోని అన్ని గ్రామాల నుంచి పట్టభద్రులు తరలివెళ్లినట్లు పార్టీ మండల అధ్యక్షుడు తీగల దయాకర్ తెలిపారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేశ్ రెడ్డి గెలుపు కోసం మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఏర్పాటు చేసిన ఈ సమావేశానికి అతిథులుగా సిద్ధిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు, హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి, కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్, మాజీ స్పీకర్ మధుసూదనాచారి, ఎమ్మెల్సీ అభ్యర్థి రాకేశ్‌రెడ్డి హాజరైనట్లు తెలిపారు. ఈ ప్రచార సభకు మండలం నుంచి 450 మంది పట్టభద్రులు తరలివెళ్లినట్లు చెప్పారు. కార్యక్రమంలో పార్టీ మండల ప్రధాన కార్యదర్శి చింత రవి, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ డైరెక్టర్ కారుపోతుల భిక్షపతి, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ అనంతోజు కృష్ణమూర్తి, మాజీ డైరెక్టర్ జోగు సోమనర్సయ్య, కొల్లూరు సోమయ్య, బీఆర్ఎస్‌వీ మండల అధ్యక్షుడు మధు, మాజీ సర్పంచ్ బానోత్ రాజన్న, తోటకూరి దశరథ, లొడంగి వెంకన్న పాల్గొన్నారు.

పల్లెలను పరిశుభ్రంగా ఉంచాలి

జడ్పీ సీఈవో, ఇన్‌చార్జి డీపీవో అనిల్‌కుమార్

పల్లె ప్రకృతి వనాన్ని పరిశీలిస్తున్న జడ్పీ సీఈవో అనిల్‌కుమార్

నర్మెట, మే 23 : పల్లెల్లో పారిశుద్ధ్య నిర్వహణ సక్రమంగా చేపట్టి, పరిశుభ్రంగా ఉంచాలని జడ్పీ సీఈవో, ఇన్‌చార్జి డీపీవో కే అనిల్‌కుమార్ అన్నారు. మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని ఆయన గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గ్రామంలో పల్లె ప్రకృతి వనం, వైకుంఠధామం, డంపింగ్ యార్డు, నర్సరీలను పరిశీలించారు. మొక్కల సంరక్షణ సక్రమంగా చేపట్టాలని సిబ్బందికి సూచించారు. రోడ్డుకు ఇరువైపులా ఎవెన్యూ ప్లాంటేషన్ చేపట్టాలని ఆదేశించారు. గ్రామంలోని తడి, పొడి చెత్తలను రోజూ సేకరించి, డంపింగ్ యార్డులకు తరలించాలన్నారు. విధుల్లో అప్రమత్తంగా ఉండాలని, అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి ఎంపీడీవో, ఎంపీవో అరవింద్, పంచాయతీ కార్యదర్శి కందకట్ల శ్రీధర్, సిబ్బంది పాల్గొన్నారు.

చివరి దశ వరకూ కొనుగోళ్లు

అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్

ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్

చిల్పూరు, మే 23 : కేపీ, పీఏసీఎస్ కేంద్రాల్లో చివరి దశ వరకూ ధాన్యం కొనుగోళ్లు చేయనున్నట్లు అదనపు కలెక్టర్(రెవెన్యూ) రోహిత్ సింగ్ తెలిపారు. మండలంలోని నష్కల్‌లోని ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గురువారం రోహిత్ సింగ్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల్లో రెండు మూడు లారీల వరకు ధాన్యం ఉందని, వాటిని ఈ నెల 25 వరకు పూర్తి స్థాయిలో కొనుగోలు చేయనున్నట్లు తెలిపారు.

ఇప్పటి వరకు నష్కల్‌లో 21లారీల ధాన్యం కొనుగోలు చేసినట్లు పేర్కొన్నారు. 19లారీల వరకు డబ్బులు చెల్లించినట్లు చెప్పారు. కొనుగోళ్ల ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. ఓపీఎంఎస్‌లో రైతులు, ధాన్యం కొనుగోళ్ల వివరాలను ఎప్పటికప్పుడు నమోదు చేయాలని ఐకేపీ సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో చిల్పూరు తహసీల్దార్ సరస్వతి, ఆర్ఐ శ్రీనివాస్, సీసీ శ్రీనివాస్, సీఏలు భాగ్య, రమ తదితరులు పాల్గొన్నారు.

కిడ్నాప్ కేసు నమోదు

లింగాలఘనపురం, మే 23 : బాలికను కిడ్నాప్ చేసిన ఘటనలో ఓ యువకుడిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై చింత రాజు తెలిపారు. నాగారం గ్రామానికి చెందిన బొట్ల ప్రకాశ్(20) అదే గ్రామానికి చెందిన బాలికను ప్రేమ పేరుతో మాయ మాటలు చెప్పి కిడ్నాప్ చేశాడు. బాలిక తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వివరించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

★ఒమేగా హోంకేర్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను, పిల్లలను చూసుకొనుటకు, ఇంటిపని, వంటపని చేయుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 20K. Ph: 8977639662 / 8977639663.
NT-327722

శుభవార్త

★18 సంవత్సరాల వయసు నిండిన ప్రతి ఒక్కరికి జీవితంలో ఆర్థికంగా స్థిరపడే గొప్ప వ్యాపార అవకాశం కలదు. ఆసక్తి గలవారు వెంటనే సంప్ర॥ సెల్: 90599 62194.
NTK-311374

HOUSE FOR SALE

★WGL, కొత్తవాడ, లక్ష్మీ గార్డెన్స్ దగ్గర 182 గ.ల.E/F ఇల్లు G.F 1BHK+2BHK, 1st ఫ్లోర్ 2BHK+2BHK, 2nd Floor, 1BHK పార్కింగ్ G.F. కార్ @3 Bikes,1బోర్, WMC వాటర్. సంప్ర॥ 9490421153, 9652979107
KMM_11663

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777618
WARANAGAL
9182777556
9182777557
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777554
JANGAON
9182777565

ఆర్థిక సాయం

బచ్చన్నపేట, మే 23 : మండలంలోని పోచన్నపేటలో అన్వర్‌హుస్సేన్ ఇటీవల మృతిచెందగా బాధిత కుటుంబాన్ని గురువారం సామాజిక సేవా కార్యకర్త పోతుల రాములు పరామర్శించారు. అనంతరం రూ.5 వేల ఆర్థికసాయం అందజేశారు. బుడిగ రామచంద్రం, సత్యనారాయణ, నర్సిములు, కొక్కలకొండ లింగయ్య, డీ వెంకటేశం ఉన్నారు.

పాఠశాలలో బీరు సీసాలు !

పాఠశాలలో పడి ఉన్న ఖాళీ బీరు సీసాలు

బచ్చన్నపేట, మే 23 : మండల కేంద్రంలోని ఆలేరు రోడ్డులో ఉన్న ఉన్నత పాఠశాల తరగతి గదుల పక్కనే తాగి వదిలేసిన బీరు సీసాలు దర్శనమిస్తున్నాయి. పది మంది పాఠాలు నేర్చుకునే పాఠశాలలో ఇలా బీర్లు తాగడంపై స్థానికులు మండిపడుతున్నారు. ఇప్పటికైనా మందుబాబుల ఆగడాలను కట్టడి చేయాలని, రాత్రి వేళల్లో పోలీసులు గస్తీ పెంచాలని కోరుతున్నారు.

బీఆర్ఎస్ విస్తృత ప్రచారం

- పట్టభద్రుల ఎమ్మెల్సీగా రాకేశ్‌రెడ్డిని గెలిపించాలని పిలుపు
- ఊరూరా, ఇంటింటా తిరిగి ఓట్లు అభ్యర్థిస్తున్న నాయకులు

జనగామ చౌరస్తా : 26వ వార్డులో ప్రచారం చేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ పోకల జమున

జనగామ రూరల్ : ఓబులకేశ్వాపూర్‌లో పట్టభద్రులను ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

జనగామ చౌరస్తా/జనగామ రూరల్, మే 23 : వరంగల్-ఖమ్మం-నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు విస్తృతంగా ప్రచారం చేపట్టారు. గురువారం జనగామ పట్టణ కేంద్రంలో ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఆదేశాల మేరకు 30 వార్డుల్లో మున్సిపల్ చైర్‌పర్సన్ పోకల జమునా లింగయ్య, వైస్ చైర్మన్ మేకల రాంప్రసాద్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు తాళ్ల సురేశ్‌రెడ్డి, మహిళా విభాగం అధ్యక్షురాలు చెంచారపు పల్లవి, కౌన్సిలర్లతో కలిసి ప్రచారం నిర్వహించారు. 26వ వార్డులో మున్సిపల్ చైర్‌పర్సన్ పోకల జమునాలింగయ్య పట్టభద్రులను కలుస్తూ బీఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేశ్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో 30 వార్డుల బీఆర్ఎస్ ఇన్‌చార్జీలు, కౌన్సిలర్లు, అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు. అలాగే, మండలంలోని ఓబుల్ కేశ్వాపూర్, పెద్దరాంచర్ల గ్రామంలో బీఆర్ఎస్ మండల కార్యదర్శి ఎడ్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఎంపీపీ మేకల కళింగరాజు శామీర్‌పేటలో ప్రచారం చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దర్మా జయప్రకాశ్‌రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షులు చాట్ల డానియల్, పరశురాములు, నాయకులు తెల్జీరి ఉప్పలయ్య, సంపత్, మేకల రామకృష్ణ, అల్లం నరేందర్, బొల్లం గంగారాం పాల్గొన్నారు.

బచ్చన్నపేటలో..

బచ్చన్నపేట : పట్టభద్రుల ఎమ్మెల్సీగా బీఆర్ఎస్ అభ్యర్థి రాకేశ్‌రెడ్డికే మొదటి ప్రాధాన్యత ఓటేసి గెలిపించాలని రైతుబంధు సమితి జిల్లా మాజీ అధ్యక్షుడు ఇర్రి రమణారెడ్డి, మాజీ సర్పంచ్ వడ్డేపల్లి మల్లారెడ్డి, కేబీఆర్ ఫౌండేషన్ చైర్మన్, బీఆర్ఎస్ నేత కొండి వెంకట్‌రెడ్డి కోరారు. మండల కేంద్రంలోని అంజయ్యనగర్, ఆలీంపూర్‌లో పట్టభద్రుల ఇండ్లకు వెళ్లి ఓట్లు అభ్యర్థించారు. నాయకులు ఈదులకంటి ప్రతాపరెడ్డి, పందిపెల్లి సిద్ధిరాంరెడ్డి, బోడిగం గోవర్ధన్‌రెడ్డి, ముద్దసాని అనిల్, సేనా, కైసర్, మార్క్ ఇశాంత్, మార్క సంతోష్, ప్రకాశ్, సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

నర్మెటలో..

నర్మెట : విద్యావంతుడైన రాకేశ్‌రెడ్డిని పెద్దల సభకు పంపాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు చింతకింది సురేశ్ కోరారు. మండలంలోని మచ్చుపహాడ్, వెల్దండ గ్రామాల్లో నర్మెట, తరిగొప్పుల మండలాల కన్వీనర్ పెద్ది రాజిరెడ్డి, జడ్పీ కోఆప్షన్ సభ్యుడు ఎండీ గౌస్‌తో కలిసి ఆయన ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు, నాయకులు రామిని శివరాజ్, కిరణ్‌నాయక్, నీరేటి సుధాకర్, రామలింగం, మేడబోయిన రాజు, వస్పరి రాజు, రవి, కోనేటి మల్లేశం, గట్టయ్య, భాస్కర్, బిచ్చునాయక్, రాజశేఖర్, కొంపెల్లి రాజు, నాగపురి రాజు, నాగేశ్, అనిల్, చేర్యాల సత్యనారాయణ, వంగ రవి, కాదునూరి అమర్‌నాథ్, గూటం మనోహర్, పిట్టల నరేశ్ పాల్గొన్నారు.

చిల్పూరులో..

చిల్పూరు : ఎమ్మెల్సీ ఎన్నికలో బీఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేశ్‌రెడ్డికి పట్టం కట్టాలని, కాంగ్రెస్‌కు గుణపాఠం చెప్పాలని బీఆర్ఎస్ నియోజకవర్గ కోఆర్డినేటర్ కేశిరెడ్డి మనోజ్‌రెడ్డి, చిల్పూరు 4వ క్లస్టర్ ఇన్‌చార్జి మాలోతు రమేశ్‌నాయక్, మండల సోషల్ మీడియా ఇన్‌చార్జి రంగు హరీశ్ పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని ఫతేపూర్, గార్లగడ్డతండా, లింగంపల్లి, శ్రీపతిపల్లి, చిల్పూరు, చిన్నపెండ్యాలలో వారు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఉద్దెమారి రాజ్‌కుమార్, బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షుడు నారగోని రవిచంద్ర, మాజీ మార్కెట్ డైరెక్టర్ బత్తుల రాజన్‌బాబు, మాజీ ఎంపీటీసీ మాచర్ల ప్రవీణ్‌కుమార్, గ్రామశాఖ అధ్యక్షుడు గాలి ప్రవీణ్, ఉమ్లా, నాయకులు మారపాక వెంకటేశ్, బానోత్ రవి, భిక్షపతి, క్రాంతి, రాజు, గుగులోత్ నరేశ్ పాల్గొన్నారు.

బచ్చన్నపేట : అంజయ్యనగర్‌లో ఓట్లు అభ్యర్థిస్తున్న నేతలు

నర్మెట : మచ్చుపహాడ్‌లో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

చిల్పూరు : ఫతేపూర్‌లో ప్రచారం చేస్తున్న నాయకులు

నెల్లుట్లలో మాట్లాడుతున్న జడ్పీటీసీ గుడి వంశీధర్‌రెడ్డి

'కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించాలి'

లింగాలఘనపురం, మే 23 : ఎమ్మెల్సీ ఎన్నికలో కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి చింతపండు నవీన్(తీన్మార్ మల్లన్న)ను గెలిపించాలని జడ్పీటీసీ గుడి వంశీధర్‌రెడ్డి కోరారు. మండలంలోని పలు గ్రామాల్లో గురువారం ఆయన పర్యటించి, పట్టభద్రులను కలిసి ప్రచారం చేశారు. నాయకులు బొల్లంపెల్లి నాగేందర్, దూసరి గణపతి, కొల్లూరి నరసింహులు, చిట్ల భూపాల్‌రెడ్డి, మల్గ శ్రీశైలం, బుషిగంపల ఆంజనేయులు, ఉపేందర్ పాల్గొన్నారు.

పీహెచ్‌సీలో ఆకస్మిక తనిఖీ

కొడకండ్ల, మే 23 : మండలకేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని డీఎంహెచ్‌వో డా. హరీశ్‌రాజ్ గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఆరోగ్య కేంద్రంలోని రికార్డులను పరిశీలించారు. అనంతరం వైద్యులకు పలు సూచనలు చేశారు. వారితో మాట్లాడుతూ గర్భిణులు ప్రభుత్వ దవాఖానల్లోనే ప్రసవం అయ్యేవిధంగా ప్రోత్సహించాలన్నారు. ఈ కార్యక్రమంలో డా.హరికృష్ణ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన

బచ్చన్నపేట, మే 23 : మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలోని పోలింగ్ కేంద్రాలను గురువారం తహసీల్దార్ విశాలాక్షి, ఎంపీడీవో రఘు రామకృష్ణ సందర్శించారు. ఈ నెల 27న జరుగనున్న ఎమ్మెల్సీ ఉప ఎన్నికను పురస్కరించుకుని కేంద్రంలో ఏర్పాట్లు పరిశీలించారు. ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

బాధిత కుటుంబానికి ఎర్రబెల్లి పరామర్శ

కొడకండ్ల, మే 23 : మండలంలోని రామవరం గ్రామానికి చెందిన మేటి రాములు కుమారులు శివ, శ్రవణ్ ఇటీవల హైదరాబాద్‌లో రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా గురువారం గ్రామంలోని వారి నివాసానికి మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు వెళ్లి మృతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఆయన వెంట బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సిందే రామోజీ, ఎంపీటీసీ చెంచు మణెమ్మారాజిరెడ్డి, సొసైటీ వైస్‌చైర్మన్ మేటి సోమరాములు, పార్టీ గ్రామ అధ్యక్షుడు ఎండీ యాకూబ్, పాలకుర్తి నియోజకవర్గ సోషల్ మీడియా కోఆర్డినేటర్ దేశగాని సతీశ్, నాయకులు భూక్యా శ్రీను, టీ శోభన్, ఎం నరసింహాస్వామి, కే నవీన్, సురేశ్, రణధీర్, భూపాల్ ఉన్నారు.

హరితహారానికి అనువైన ప్రదేశాలను గుర్తించాలి

అధికారులతో సమీక్షలో డీఆర్డీవో మొగిలప్ప

మాట్లాడుతున్న డీఆర్డీవో మొగిలప్ప

జఫర్‌గఢ్, మే 23 : హరితహారంలో మొక్కలు నాటడానికి అనువైన ప్రదేశాలను అధికారులు, సిబ్బంది గుర్తించాలని డీఆర్డీవో మొగిలప్ప సూచించారు. హరితహారం కార్యక్రమంపై ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో సుమన్ అధ్యక్షతన గురువారం నిర్వహించిన సమీక్షా సమావేశంలో ముఖ్యఅతిథిగా మొగిలప్ప హాజరై మాట్లాడారు. ఉపాధి హామీ పనులు కల్పించడంలో జఫర్‌గఢ్ మండలం జిల్లాలో ప్రథమ స్థానంలో ఉందన్నారు. గ్రామాల్లో ప్రతి ఉపాధి కూలీకి రోజుకు రూ.250 వేతనం వచ్చేలా అవగాహన కల్పించాలన్నారు. గ్రామంలో సుమారు 200 మంది వరకు రోజూ పనులకు హాజరయ్యేలా కృషి చేయాలని సూచించారు. వచ్చే విద్యా సంవత్సరంలో విద్యార్థులకు యూనిఫామ్స్ త్వరగా అందించాలని కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, సిబ్బంది పాల్గొన్నారు.

బంధువులతో కలిసి కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న బాధితుడు బోళ్ల రాజ్‌కుమార్

తహసీల్దార్‌పై చర్యలు తీసుకోవాలని ధర్నా

జనగామ చౌరస్తా, మే 23 : తమ భూమిని మరొకరికి అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసిన చిల్పూరు తహసీల్దార్‌పై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ గురువారం ఓ బాధితుడు జనగామ కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. బాధితుడి కథనం ప్రకారం.. చిల్పూరు మండల కేంద్రానికి చెందిన బోళ్ల రాజ్ కుమార్‌కు వారసత్వంగా సర్వే నంబర్ 557లో 37 గుంటలు, 559/ఎ/1లో 5 గుంటలు, 562లో 22 గుంటలు కలిపి మొత్తంగా 1.24 ఎకరాల భూమి ఉంది. ఈ భూమిని రాజ్ కుమార్ తన భార్య బోళ్ల స్వప్న పేరిట 2012లో పట్టా చేయించాడు. కొన్ని కారణాలతో భార్యాభర్తల మధ్య గొడవలు జరిగి మూడేళ్లుగా వేర్వేరుగా ఉంటున్నారు. ఈ నెల 18న తనకు తెలియకుండానే హనుమకొండ జిల్లా కాజీపేట మండలం రాంపూర్ గ్రామానికి చెందిన తొట్టె సతీశ్ అనే వ్యక్తికి తన భార్య స్వప్న ఆ భూమిని అక్రమంగా పట్టా చేసినట్లు బాధితుడు ఆరోపించాడు. ఈ భూమి పేరిట 2019లో మల్కాపూర్ ఇండియన్ బ్యాంకులో తీసుకున్న క్రాప్ లోన్ పెండింగ్‌లోనే ఉందని, దాన్ని పట్టించుకోకుండా చిల్పూరు తహసీల్దార్ మరొకరికి అక్రమంగా పట్టా చేసిందని ఆవేదన వ్యక్తం చేశాడు. తన తల్లిదండ్రుల నుంచి వారసత్వంగా వచ్చిన భూమిని తిరిగి తన పేరిట రిజిస్ట్రేషన్ చేయాలని డిమాండ్ చేశాడు. అనంతరం కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశాడు.

'ఇష్టపూర్వకంగానే విక్రయించాను'

బోళ్ల స్వప్న

చిల్పూరు, మే 23 : ఇటీవల అక్రమంగా రిజిస్ట్రేషన్ చేశారని తన భర్త చిల్పూరు తహసీల్దార్‌పై ఆరోపణలు చేస్తూ పురుగుల మందుతో బెదిరింపులకు పాల్పడుతున్నాడని, అందులో వాస్తవం లేదని, ఆ రిజిస్ట్రేషన్ తన ఇష్టపూర్వకంగానే జరిగిందని బోళ్ల స్వప్న తెలిపారు. ఈ సందర్భంగా ఆమె గురువారం విలేకరులతో మాట్లాడుతూ మండల కేంద్రం చిల్పూరు శివారులోని 1.24 గుంటల భూమిని తన భర్తను రెండో పెళ్లి చేసుకోవడంతో వరకట్నం కింద ఇచ్చిన డబ్బులతో కొనుగోలు చేసినట్లు ఆమె తెలిపారు. ఆ భూమిని తన ఇష్టపూర్వకంగానే విక్రయించినట్లు స్వప్న తెలిపారు. ఇందులో తహసీల్దార్, ఆర్డీవోలకు ఎలాంటి ప్రమేయం లేదని, వారిని తన భర్త కావాలనే ఇబ్బందులకు గురి చేస్తున్నాడని ఆరోపించారు. తహసీల్దార్ సరస్వతికి తన పేరు మీద ఉన్న పట్టాపాస్‌బుక్‌ను కూడా తీసుకొచ్చి చూపించినట్లు ఆమె వివరించారు.

కల్తీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు

- కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా
- ఫర్టిలైజర్ షాపుల యజమానులతో సమీక్ష

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ రిజ్వాన్ బాషా, పక్కన డీసీపీ సీతారాం

జనగామ చౌరస్తా, మే 23 : రైతులకు కల్తీ విత్తనాలు విక్రయించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని జనగామ కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా అన్నారు. గురువారం కలెక్టరేట్‌లో వెస్ట్ జోన్ డీసీపీ పీ సీతారాం, ఏసీపీ అంకిత్ కుమార్‌తో కలిసి ఫర్టిలైజర్ షాపుల యజమానులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రైతులకు విత్తనాలను విక్రయించే దుకాణాలు 237, ఎరువుల షాపులు 238, పురుగుల మందు విక్రయించే లైసెన్స్ డీలర్లు 183 మంది ఉన్నారన్నారు. కల్తీ విత్తనాల విక్రయాలు, సరఫరా జరగకుండా వ్యవసాయ, పోలీసు, టాస్క్ ఫోర్సు, రెవెన్యూశాఖలతో పాటు డీలర్లు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగుల మందులను మాత్రమే విక్రయించాలని ఆదేశించారు. విత్తనాల కొనుగోలు విషయంలో రైతులకు ఏవైనా సందేహాలు ఉంటే టోల్ ఫ్రీ నంబర్ 9398616041లో సంప్రదించాలని సూచించారు. గ్రామస్థాయిలో విత్తనాల కొనుగోళ్లపై రైతులకు రైతు వేదికల్లో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఏవోలు, ఏఈవోలు క్షేత్రస్థాయిలో ఆకస్మిక తనిఖీలు చేపట్టాలని సూచించారు. నకిలీ విత్తనాలు విక్రయించే డీలర్లపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతి నెల 5 లోపు ఫారం-డీ ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలన్నారు. డీలర్లు సైతం సీడ్ సర్టిఫికేషన్ ఉన్న విత్తనాలను మాత్రమే కొనుగోలు చేయాలని కలెక్టర్ సూచించారు. డీసీపీ సీతారాం మాట్లాడుతూ కల్తీ లేదా కాలపరిమితి ముగిసిన విత్తనాలు విక్రయించినా, లైసెన్స్ లేకుండా లేదా రెన్యూవల్ లేకుండా వ్యాపారం చేసినా, రైతులకు రసీదు ఇవ్వకపోయినా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగుల మందులు మాత్రమే విక్రయిస్తామని డీలర్లతో కలెక్టర్ ప్రతిజ్ఞ చేయించారు. సమావేశంలో డీఏవో వినోద్ కుమార్, ఫర్టిలైజర్ దుకాణాల అసోసియేషన్ అధ్యక్షుడు పజ్జూరి గోపయ్య, ఏడీఏలు, ఏవోలు, డీలర్లు పాల్గొన్నారు.

ఈవీఎం స్ట్రాంగ్ రూమ్‌ల పరిశీలన

వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గానికి సంబంధించిన ఈవీఎంలు భద్రపర్చిన ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డు స్ట్రాంగ్ రూమ్‌లను జనగామ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా పరిశీలించారు. స్టేషన్ ఘన్‌పూర్, పాలకుర్తి అసెంబ్లీ నియోజకవర్గాలకు చెందిన ఈవీఎం స్ట్రాంగ్ రూమ్‌లను ఆయన తనిఖీ చేశారు. అక్కడి భద్రత, రికార్డుల నిర్వహణ, సీసీ కెమెరాల నిఘాపై ఆరా తీసి విధుల్లో ఉన్న సిబ్బందికి సూచనలు ఇచ్చారు.

కుందారంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే రాజయ్య

రాకేశ్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి

- నయవంచనతో గొంతు కోసే రకం కాంగ్రెస్
- తోడూ నీడలా బీఆర్ఎస్
- మాజీ ఎమ్మెల్యేలు రాజయ్య, రవిశంకర్

లింగాలఘనపురం, మే 23 : బీఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థి రాకేశ్‌రెడ్డిని పట్టభద్రులు భారీ మెజార్టీతో గెలిపించాలని స్టేషన్‌ఘన్‌పూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య, చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ పిలుపునిచ్చారు. కుందారంలో గురువారం జరిగిన సమావేశంలో వారు ముఖ్యఅతిథులుగా పాల్గొని మాట్లాడారు. నయవంచనతో గొంతుకోసే నైజం కాంగ్రెస్ పార్టీదన్నారు. బ్లాక్‌మెయిల్ చేసే చింతపండు నవీన్(తీన్మార్ మల్లన్న)ను ప్రజలు చీదరించుకుంటున్నారన్నారు. తోడూ నీడలా ఎల్లప్పుడూ బీఆర్ఎస్ అండుబాటులో ఉంటుందన్నారు. ప్రజల కష్టాలను రాకేశ్‌రెడ్డి తీర్చుతారన్నారు. విదేశాల్లో విలాసవంత జీవితాన్ని వదిలి ప్రజలకు సేవ చేయాలనే సంకల్పంతో రాకేశ్‌రెడ్డి రాజకీయాల్లోకి వచ్చారన్నారు. పట్టభద్రులు ఆలోచించి ప్రథమ ప్రాధాన్యతా ఓటు వేసి గెలిపించాలని కోరారు. సమావేశంలో నాయకులు అంతగల్ల రాంచందర్, బైరు యాకన్న, ఉడుగుల భాగ్యలక్ష్మి, గట్టగల్ల శ్రీహరి, గాదెపాక విష్ణు పాల్గొన్నారు.

ఆరు గ్యారెంటీలు పచ్చి మోసం

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి

జనగామ, మే 23 (నమస్తే తెలంగాణ) : ఆరు గ్యారెంటీల పేరుతో రైతులు, మహిళలు, నిరుద్యోగులు, పేద ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తున్నదని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి అన్నారు. గురువారం జనగామలో నిర్వహించిన పట్టభద్రుల సమావేశంలో ఆయన పాల్గొని బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. అనంతరం ఎంపీ అభ్యర్థి డాక్టర్ బూర నర్సయ్యగౌడ్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఆరుట్ల దశమంత్‌రెడ్డితో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ప్రజలు కోరి తెచ